ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phones: Editorial—72137
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74003
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజినీరింగ్ కంపెనీ

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

శ్రీ వెంకటేశ్వరి జూవెల్రీస్
ప్రో: పల్లా వెంకటేశులు అండ్ సన్స్
అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్విస్ కల్చర్ వజ్రములు
దుకాణపు బజార్ సికింద్రాబాదు
గుప్త ఆర్కేడ్స్ పై అంతస్తున సికింద్రాబాద్ బజార్ హైదరాబాదు

సంపుటి : 14 సంచిక 150 * సికిందరాబాద్ 7—3—1974 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలు రద్దు

పుదుచ్చేరి మంత్రివర్గానికి ఆరంభంలోనే చిక్కులు

పనకాను, మార్చి 6 (పి టి ఐ) నిన్న పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకు మంత్రివర్గం ఈనెల మొదటి వారంలో పుదుచ్చేరి పద్నాలుగు మంది సభ్యులు అసెంబ్లీ సమావేశం జరగవలసి అన్నా డి.ఎం.కె పార్టీకి చెందిన ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి ప్రకటించగా సమావేశం కొంచెం ఆలస్యమైనా 12మంది సభ్యులు గల కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ధనశేఖరన్ యానాం నుండి ఎన్నికైన నండిపెండెంటు శ్రీ రామిశెట్టి కోరడంతో అన్నా డి.ఎం.కె మంత్రివర్గం నేడు వగలు 3.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేసింది.

శ్రీ రామస్వామిదేత, ఆర్థిక మంత్రి వర్గంలోని శ్రీయుతులు డి రామచంద్రన్, పి ఎమ్. సి వరదరాజన్, ఎస్ వెంకట స్వామిదేత లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేశారు.

పుదుచ్చేరిలో అధికారంలోకి వచ్చిన మంత్రివర్గాలలో ఇది ఐదవది

తగు మెజారిటీ లేనిపక్షంలోనూ మంత్రివర్గం ఏర్పాటు చేయడం కూడా ఇదే ప్రథమం.

కాంగ్రెస్ డి ఎవి కె సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడైన శ్రీ రామిశెట్టి ఆ ప్రమాణ స్వీకారం తత్వానికి హాజరు కాలేదు.

ప్రమాణ స్వీకారం

శ్రీ ఎస్. రామస్వామి నాయకత్వాన ముగ్గురు సభ్యులతో కూడిన అన్నా డి.ఎమ్. కె మంత్రివర్గం నేడు వగలు 3.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేసింది.

శ్రీ రామస్వామిదేత, ఆర్థిక మంత్రి వర్గంలోని శ్రీయుతులు డి రామచంద్రన్, పి ఎమ్. సి వరదరాజన్, ఎస్ వెంకట స్వామిదేత లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేశారు.

పుదుచ్చేరిలో అధికారంలోకి వచ్చిన మంత్రివర్గాలలో ఇది ఐదవది

తగు మెజారిటీ లేనిపక్షంలోనూ మంత్రివర్గం ఏర్పాటు చేయడం కూడా ఇదే ప్రథమం.

కాంగ్రెస్ డి ఎవి కె సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడైన శ్రీ రామిశెట్టి ఆ ప్రమాణ స్వీకారం తత్వానికి హాజరు కాలేదు.

లోక్‌సభలో ఆహారశాఖ మంత్రి ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 (పి టి ఐ)

ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలన్నిటిని రద్దు చేస్తున్నట్టు వ్యవసాయశాఖమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేటి మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించారు.

ఆ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

ముతకధాన్యాల రవాణాపై దేశంలో ఎక్కడా ఎటువంటి ఆంక్షలూ ఉండరాదని ఆహార మంత్రిత్వ సమితి అనుమతి ప్రభుత్వం నిర్ణయించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన చెప్పారు

అసలు చేయకపోవడం కంటే ఆలస్యంగా దేనినా మేలుగేనని ఈ తరహాపై కొందరు ప్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానించారు

ముతకధాన్యాల సేకరణ, నిల్వపై వారి సిఫారసులు జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం, గత జనవరి ఆరులో బాటి రవాణాపై ఆంక్షలు సడలించిన విషయాన్ని ఆయన ఉదహరించారు

రాజ్యసభలో శ్రీ ఎ పి షిండే ఇదే ప్రకటన చేశారు.

ప్రస్తుత ఖరీఫ్‌పంట కాలంలో పదహారు వేల లక్షల టన్నుల మేర ముతకధాన్యాలు సేకరించాలని లక్ష్యం నిర్ణయించారు. ఇంత వరకూ నుమారు పదిలక్షల టన్నులమేర సేకరించారు.

ధరల తగ్గుదల

లోకసభలో మంత్రి ఈ ప్రకటన చేసిన వెంటనే ముతక ధాన్యాల ధర పదిశాతం మేర తగ్గిపోయినది.

లోకాయ మార్కెట్లో జొన్న (సజ్జలు) ధర 140 రూపాయల నుండి 140 రూపాయల వరకు ఉండగా 150 రూపాయల నుండి 180 రూపాయలకు తగ్గిపోయినది.

మొక్క తొన్న ధర 160 నుండి 170 రూపాయల వరకు ఉండేది కోసి దాదు లేదు

ఈ ధాన్యం ఉత్పత్తి చేసే ప్రాంతాలలోని ధాన్యం వర్తకులు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు విరమణల గురించి ఆలోచిస్తున్నారని వారి సంఘ ప్రతినిధి ఒకరు తెలిపారు

మిజోరామ్ కల్లోలిత ప్రాంతంగా ప్రకటన

అగర్తలా, మార్చి 6 (పి టి ఐ)

కేంద్ర హోంశాఖ ప్రాంతమైన మిజోరాం పై ఉత్తరం మిజోరాం ప్రాంతాన్నంతటినీ ఈ నెల 1వ తేదీ ఆరు నెలలపాటు కల్లోలిత ప్రాంతంగా ప్రకటించినట్టు నేడు ఎటువంటి అధికార ప్రకటన తెలియజేసింది.

రాజ్యసభకు బ్రహ్మానంద రెడ్డి, రోడా మిస్త్రీ పోటీ

కాంగ్రెస్, ఆధిష్ఠానవర్గం ఎంపిక చేసినవారిలో ప్రస్తుత సభ్యులు ముగ్గురికి స్థానం లభించనిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 6 (పి టి ఐ)

కేంద్రమంత్రి కొసారి రాజ్యసభకు జరిగే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీయుతులు జాను బత్తుల సుబ్బరామయ్య, కె వి రఘుపతి రావు, పోలిశెట్టి రామారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ పడుతున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్రం నుండి పోటీకి ఎంపిక చేసిన ఇతర అభ్యర్థుల పేర్లు శ్రీ మామిడి పూడి వెంకటరంగయ్య, మాజీ మంత్రి శ్రీమతి కోడా మాలతి శ్రీ ఆర్. సి. సిరిసిల్లా రెడ్డి తదితరులు వారిలో ఉన్నారు.

తమిళనాడు అసెంబ్లీలో గలబా

మద్రాసు, మార్చి 6 (పి.టి ఐ)

తమిళనాడు విధానసభలో బడ్జెట్ పై చర్చ ఉండ్రంగా నేడు ఆరు నిమిషాలసేపు గందరగోళం చెలరేగింది. అన్నా డి ఎం కె సభ్యులు డాక్టర్ హాండీ తన ప్రసంగం సమయంలో చేసిన కొన్ని వ్యాఖ్యల నుంచి దర్శనంలో ఈ గలబా చెలరేగింది. డి ఎం కె, అన్నా డి ఎం.కె సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు.

హండీ తన వ్యాఖ్యలకు భంగం కల్గించారని అందువల్ల ఆయనను సభనుంచి సస్పెండ్ చేయాలని అరోగ్యమంత్రి శ్రీ అంబుజగన్ కోరారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తంగమణి వెంటనేలేచి అవాంఛనీయమైన తీర్మానాన్ని ప్రతిపాదించినందుకు మంత్రిని సభనుంచి సస్పెండ్ చేయాలని అన్నారు

ఆతరువాత డాక్టర్ హాండీ తనవ్యాఖ్యలకు పశ్చాత్తాపం వెలిబుచ్చారు అయితే స్పీకర్ పట్ల గౌరవంతో తాను తన వ్యాఖ్యలకు విచారం వెలిబుచ్చుతున్నాని. సస్పెండ్ చేస్తానే భయంలేదని ఆయన అన్నారు.

ఏప్రిల్ లో భారత సహాయక సంస్థ దేశాల సహాయం

న్యూఢిల్లీ, మార్చి 6 (పి టి ఐ)

భారత సహాయక సంస్థ దేశాల సమావేశం పారిస్‌లో ఏప్రిల్ 9 నుండి 11వ తేదీవరకు జరగనున్నదని భారత దేశపు దీర్ఘకాలిక విదేశీ సహాయక అవసరాలు ఉదవ పంచవర్ష ప్రణాళిక పథకాలను గూర్చి యీ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది.

ఆ తరువాత జూన్ నెలలో సహాయక సంస్థ దేశాల భారత సమావేశం జరుగుతుంది 1974-75 సంవత్సర కాలానికి ఇండియాకు ఎంతెంత మేరకు సహాయం చేసేదీ యీ దేశాలు వెల్లడిస్తాయి.

ఉదవ పంచవర్ష ప్రణాళికపై పనంద్యాంగ్ తయారుచేసిన అధ్యయన పత్రం పారిస్ సమావేశంలో చర్చ అయగుతుంది వచ్చే ఐదేళ్ళ కాలంలోను ఇండియా కోటి టన్నుల అదనపు ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని, ప్రణాళిక పత్రంలో పేర్కొన్న దానికన్నా ఎక్కువ మొత్తంలోనే విదేశీ సహాయం అవసరం కాగలదని ఆ పత్రంలో పేర్కొన్నారు

భారతదేశపు ఆర్థిక పరిస్థితిపై పనంద్యాంగ్ ప్రచురించిన పత్రాలలో ఇది చివరిది పారిస్ సమావేశానికి భారత ప్రతినిధి నిర్వహించే విదేశీ వ్యవహారాల మంత్రి ఫిబ్రవరి జూన్‌లో జరిగే సమావేశానికి సీనియర్ అధికారులు హాజరవుతారు

ఇక్కడ జరగనుండగా, ప్రణాళిక సంఘం 1973-74 సంవత్సర కాలంలో దిగుమతులు, దిగుమతి సంయోగం ఎగుమతులు పెరుగుదల, దేశీయ పొదుపు ఆదాయాలను ఫిబ్రవరి ఆఖరులోగా ఇవ్వవలసిందిగా రాష్ట్రాలను కోరింది

బొంబాయిపద జపాన్ నౌకనుమునిగి పోకుండా కాపాడిన సంఘటన

బొంబాయి మార్చి 6 (పి టి ఐ)

పడుకుతో పూర్తగా నిండి ఉన్న ఒక జపాన్ టాంకర్ సముద్రంలో మునిగి పోకుండా బొంబాయిలో అగ్నిమాపక దళంవారు కాపాడారు

ఈ టాంకర్ పనామాలో చిలి ఏర్పాటు నీలంలోని పనేశాంబింది నీటిని అపడ టాంకర్ సిబ్బందికి సాధ్యం కాలేదు ఈ పరిస్థితిలో బొంబాయి రేవు అగ్నిమాపకదళం సభ్యులు టాంకర్‌లో పనిచేసింది నీటిని ఆపడం

పంచాంగం

గురువారం, మార్చి 7

స్వస్తిశ్రీ శాంధ్రభాను సంవత్సరం, మాఘ మాసం, శుక్ల పక్షం, చతుర్థి. సాయంత్రం గం. 6.30 నిండి వరకు. తదుపరి పూర్ణిమ. మఘ రాత్రి గం. 10.10 నిండి వరకు. తర్వాత పుబ్బ. తస్థిరం. ఉదయం గం. 11-19 నిండి నుండి మర్నాటి గం. 12.46 నిండి వరకు.

ఉదయము శ్రీధారంగ సంబంధ విషయములకూ, గృహ నిర్మాణమందు మార్పులకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, శుభము

మధ్యాహ్న సా యం సమయముల వ్యాపారపు ఒప్పందములకూ గృహముల మూసివేసుగోలు వేయుటకూ అహంకార సభలకూ, శుభము

వ్యాపార రంగంలో కొంత అంగారకుల స్థితులు, పేద యథాతథముగా తుందును మూసివేలు, మూసివేగింపులు, ప్రతి, జనపనారతర హెచ్చుతగ్గులు.

ఆంధ్రభూమి

గురువారం 7, మార్చి 1974

విధానం-విధాతలు

మనప్రజాస్వామ్య వ్యవస్థలో సవాలుపక్షాలు మొలిచి అట్టహాసం లేసుండేసరికి ఇక్కడ మన ప్రజలు విసిగెత్తి, పార్టీల బాహుళ్యాన్ని చూసి చికాకుపడి, శాశ్వతంగా కాంగ్రెస్‌కే పట్టం కట్టవలసిన స్థితిదాపి ప్రజాస్వామ్యంపట్ల క్రమంగా విశ్వాసం పోగొట్టుకుంటున్నారు ప్రజాస్వామ్యం అనడం భావ్యం కాదేమో? కాని ప్రజాస్వామ్యం పెడదారిపట్టే సరికి దానిపట్ల అభిమానాన్ని కోల్పోతున్నారు. ఇక్కడ మన పెడద పార్టీల బాహుళ్యమైతే అక్కడ బ్రిటన్‌లో ద్విపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థ వాళ్ళకు రాను రాను నిరాశ కలిగిస్తున్నది ఇక్కడ కొంచెం వివరణ అవసరం; రెండు పక్షాలే ఉండటం వలన ప్రజలు విసుగు చెందిపోయేదేమీ లేదు. రెండింటి మధ్య ఏ మంత వ్యత్యాసం కానరానందువలన పార్టీ ప్రజాస్వామ్యంపట్ల ఆసక్తి కోల్పోతున్నారు. బ్రిటన్‌లో మొన్న జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో నిర్ణయించుకోనలేక లేబర్ కన్సర్వేటివ్ పార్టీలకు ఇంచుమించు సమానంగా సీట్లు వంచిపెట్టారు. విజయం ఎవరిదో ఎవరూ తేల్చలేదు. వయోజనులందరికి ఓటింగ్ హక్కు అనే ప్రాతిపదికపైన ఎన్నికలు జరుపడంలో మనకు 22 ఏండ్ల అనుభవం మాత్రమే ఉన్నది. వయోజనుల ఓటు మాత్రం అటుంచితే పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిర్వహణలో బ్రిటిష్ వారికి శతాబ్దాల అనుభవం ఉన్నది. మొన్నజరిగిన బ్రిటిష్ ఎన్నికలలో ప్రధాన సమస్య ఒకటే ఒకటి దానికి అనుసంధించిన సమస్యలు మరికొన్ని ఉన్నాయనేది విశేషాంతరం. 1916 సంవత్సరంనుండి అక్కడ లిబరల్ పార్టీ ప్రాబల్యం క్షీణిస్తూ వచ్చింది నామమాత్రంగా ప్రతి ఎన్నికలలోను ఒకటి అరసీట్లు లిబరల్ వాదులు గెలుచుకున్నా ప్రధానమైన పార్టీలు రెండే రెండు. లేబర్, కన్సర్వేటివ్, వాటి పాలసీలలో సహితం క్రమానుగతంగా వ్యత్యాసం అదృశ్యమవుతూ వస్తున్నది ఆ యా సమస్యల పట్ల తూచి నిదానంతో చూపిన మైన రెండాలు అంతగాలేవు సైద్ధాంతిక విధానంలోనూ జాతీయ అంతర్జాతీయ విధానాలలోనూ చాలావరకు ఒకే ప్రాతిపదిక అనిపించుకొన్నాయి ఒక చూపు (కమిలంగా) చూపుతగానికి నియతాహం వచ్చింది ఎవరికి గెలిపించినా ఒకటేనని ఎవరి పక్షమునుండి ఎవరు వస్తున్నారు వారు పలితమే నిన్నటి ప్రత్యక్షంగాను దివరకు లేబర్ పార్టీ అధికారంలోకివచ్చింది

దేశానికి ఒక ప్రభుత్వమంటూ ఉండాలి కదా?

ఇక్కడ మన దేశంలో పెక్కు పార్టీలున్నాయికాని నీతి బాహ్య ప్రవర్తనలోనూ అవకాశవాదంలోనూ ఒక దానికి ఒకటి ఎంత మాత్రము తీసిపోవు; జాతీయ సమస్యలను సహితం పార్టీ స్వప్రయోజనాల దృక్పథం నుండి మాత్రమే పరిశీలించి అనుస్పందిస్తాయి. పాలసీ విధానాలలో బ్రిటిష్ ప్రభుత్వాలకు కొంతలో కొంత నిర్దిష్టమైన అభిప్రాయాలూ, ఆశయాలూ ఉంటాయి. నిన్న మొన్నటి ఎన్నికలను అనివార్యంచేసిన కారణం ఏమిటి? అక్కడి బొగుగని కార్మికులు మాసాలతరబడి సమ్మె చేస్తూ పారిశ్రామికోత్పత్తిని స్తంభింపచేశారు. వేతనాలను విపరీతంగా పెంచాలని మొండికట్టారు. కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని కూలద్రోయడమే వాళ్ళ ఉద్దేశం. అప్పటి ప్రధాని శ్రీ హీత్ చాలా వరకు వాళ్ళ కోర్కెలను తిర్చడానికి సమ్మతించినా లాభం లేకపోయినది ఈ సమస్యపైన ప్రజాభిప్రాయం ఎలాఉన్నదో తెల్సుకోవడానికి ఆయన పార్లమెంటును రద్దుచేసి జనరల్ ఎన్నికలను జరిపించారు బ్రిటిష్ ప్రజలు కచ్చితమైన నిర్ణయానికి రాలేక పోవడానికి వేరే కారణాలు ఎన్నోఉన్నాయి. యువతరంలో నిరాశ అలముకున్నది అసలు జాతి ఆలోచనా సరళిలోనే మౌలికమైన మార్పులు రావాలి కాని అధునాతన పారిశ్రామిక సమాజ సమస్యలకు పాతకాలపు పరిష్కారమార్గాలు నిరర్థకమని యువతరం వారు భావించారు. బ్రిటన్‌లో క్రమంగా యువతరం ప్రాబల్యం రాజకీయాలలో ఎక్కువవుతున్నది

పాతకాలపు ఒరవడులలోనే రెండు పార్టీలు పరిభ్రమిస్తున్న తీరుచూసి బ్రిటిష్ ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. వాళ్ళు ప్రజాస్వామ్య జీవన విధానాన్ని గాఢంగా ప్రేమిస్తున్నారు కాని, దాని పరిరక్షణ కోసం ఎంత త్యాగమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నారు కాని, రాజకీయపార్టీలనూ నాయకులనూ గౌరవించి అనుసరించడానికి మాత్రం సిద్ధంగాలేరు. నవ సమాజ నిర్మాణానికి పాతకాలపు నాయకులు పనికరారని వాళ్ళు నిర్ణయంగా ప్రకటిస్తున్నారు ఇక్కడ మన దేశంలోకూడా ఇంచుమించు అలాంటిస్థితియే దాపురించింది ప్రజలందరికి ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రమే కావాలి పాలకులు, తదితర రాజకీయ నాయకులూమనప్రజాస్వామ్యాన్ని ఎంత వికృతం చేస్తున్నా వాళ్ళబారినుండి దాన్ని సామాన్యులు రక్షిస్తున్నారు. విద్యావంతులకంటె నిరక్షరాస్యులైన సామాన్య జనులే మన ప్రజాస్వామ్యానికి అండగా నిలబడారు ఇతే వాళ్ళు ఎంతశ్రమిస్తున్నా రాజకీయ పిత్తలదారులూ బ్యూరోక్రాట్స్ అధికారులూ ఉన్నతి విద్యావంతులూ పారిశ్రామిక వాణిజ్య రంగాల ధనికస్వాములూ అందరూ ఏకమై సామాన్యుల ప్రయత్నాన్ని భగ్నంచేస్తున్నారు మనపార్లమెంటరి ప్రజాస్వామ్యంయదుర్విసియోగం జరగడం, రక్షించబడ మేలాగనేది నేటి సమస్య

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా ఎన్నికలలో నిజానికి కాంగ్రెస్ వారికి మజారిటీలాలేదు. కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలు నిజంగా అనుకోలేదు చెదురు వాటుగా నాలుగైదు సీట్లు నెట్టవరావడం కేవలం కాలతాళియం విధంగా చూసినా మన ప్రజాస్వామ్యం సంక్షుభితస్థితిలో పడి ది బ్రిటిష్ పార్లమెంటరి ప్రజాస్వామ్యం కూడా అదేస్థితికివచ్చింది మనది ప్రపంచమంతటిలోకి సంఖ్యాపరంగా పెద్ద ప్రజాస్వామ్యం బ్రిటిష్‌వారిది ప్రపంచమంతటిలోకి కడుప్రాచీనమైన ప్రజాస్వామ్యం ఇక మిగిలినది అమెరికా, అక్కడ ప్రజాస్వామ్యం ఆదేశంలోన్నా ఐటి ప్రపంచమంతటిలోకిగొప్ప ప్రజాస్వామ్యం అక్కడి రాజకీయ నాయకులుకూడా నైతికంగా అధోగతికి దిగజారి ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని వాటర్‌గేట్ ఉదంతం రుజువుచేసింది. ఈ విధంగా ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థకి కాలం చెల్లే సమయం వచ్చిందా? లేదా ప్రస్తుతందానికి గ్రహణం పట్టిందా? రెండోదే నిజమనిపిస్తున్నది వ్యవస్థలన్నిటిలోకి ప్రజాస్వామ్యమే విశిష్టమైనది ఐతే నేటి విపరీతమైన సాంకేతిక వైజ్ఞానిక ప్రగతివల్ల సర్వతా పాలకులలో నైతిక విలువలు హరించి పదవీ తృష్ణ మాత్రమే మిగిలింది ప్రజలకు ఎంత దూరమైనా, ప్రజలు తమను ఎంత ఈసడిస్తున్నా ప్రజలను ఓడించి మొండిగా అధికారంలో కూర్చునేశక్తి ప్రజాస్వామ్య పాలకులకు సహితం నేటి సాంకేతిక ప్రగతి ప్రసాదించింది; ఇండియా బ్రిటన్, అమెరికా దేశాల ప్రజాస్వామిక దుస్థితి యిలా ప్రపంచ ప్రజాస్వామ్య ప్రియులందరికి ఒక హెచ్చరిక, ఒకగుణపాఠం మానవత్వంతో కూడిన నాగరిక దేశాలకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మనవా ఇంకేమీ శుభదాయకంకావు. పార్లమెంటరి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజాహితరంగంలో నైతిక విలువలను కఠోరంగా పాటిస్తూ ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మినహా మార్గాంతరం లేదు

ఆస్పత్రులలో గౌరవ డాక్టర్ల నియామకం పద్ధతి రద్దు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

వైద్య సంస్థలో గౌరవ వైద్యాధికారులను నియమించే పద్ధతిని రద్దుచేసేటట్లు ప్రభుత్వం ప్రకటించింది.

గౌరవ వైద్య అధికారులు సివియరు, వత్యేక ప్రాధాన్యత కలవారు అయినప్పటికి వారు ఆస్పత్రులలో రోగులను సరిగా చూడటంలేదని ఆస్పత్రులలో అవకతవకలను వారు తమ స్వయోజనాలకోసం వాడుకుంటున్నారని ప్రభుత్వం వారి దృష్టిలో తెలియజేసారు.

సమాజ అర్థతతలిగి, ఉత్సాహంతో పనిచేయాలనుకునే యువ డాక్టర్లు గానీ పనంగానీ ఈ గౌరవ డాక్టర్ల పద్ధతివల్ల అవకాశంగా లేనిని, ముఖ్యంగా పేద రోగులు దీనివల్ల సుమతంగా లేరని ఆ ఉత్తర్వులో తెలిపారు.

గౌరవ డాక్టర్ల నియామకం పద్ధతివల్ల యువకులు తమ పాపిత్యాలను వినియోగించేందుకు అవకాశాలు ఉండటంలేదని అందువలనే ఈ పద్ధతిని రద్దుచేసామని ఆ ఉత్తర్వులో వివరించారు.

రాష్ట్రం మొత్తంమీద వివిధ వైద్య సంస్థలలో సుమారు 100 మంది. గౌరవ వైద్యాధికారులు ఉన్నారు.

విశాఖపట్టణంవద్ద బస్సు, లారీ ఢీకొని ఇరువురి మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

విశాఖపట్టణం విమానాశ్రయం సమీపంలో గత సోమవారం ఒక బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు దనిపోయారు. తొమ్మిది మంది గాయపడినారు

ఆ బస్సు లాంచ్ హోటల్ వద్ద పేర్చి నున్న పనిముట్లను తీసుకొని వెడుతున్నది. ఉక్కు లేకలను ట్రాక్టర్ తీసుకొనివెళ్ళుతున్నది ఈ రెండు ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్‌తోసి లేకలు బస్సు బాడీలోకి దూసుకొని వెళ్ళి దానిలోని ప్రయాణీకులు గాయపడినారు వారిలో ఇద్దరు దనిపోయారు రెండు కేసులూ త్రీటౌన్ పోలీసు జరిపారు

9న 'మృదంగ కేసరి' ముక్కపూడి లక్ష్మణరావు స్మారకసభ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 6

"మృదంగ కేసరి" ముక్కపూడి లక్ష్మణరావు స్మారకసభ ఈ నెల 9వ తేదీన ఉదయం 8గంటలకు రాధాయణగూడాలోని వై.ఎమ్.సి.ఎ హాలులో జరుగుతుందని ఈ కార్యక్రమ సంఘం. కన్వీనర్ శ్రీ దర్శాల వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి శ్రీ పరమహంస అధ్యక్షత వహిస్తారు

ఉదయం 8గంటలకు జరిగే ఈ సభలో శ్రీ నోరి నరసింహశాస్త్రి, శ్రీ పేరి సుబ్బారావు, శ్రీ వాహనగిర్నాథరావు, శ్రీ వి ఆంజనేయులు ప్రసంగిస్తారు.

ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు శ్రీ పి సోమేశ్వరరావు వీణకచేరి శ్రీ బాసాపద్మనాభం గాత్రకచేరి శ్రీ మతి కోవిలాశ్రీ గాత్రకచేరీలను ఏర్పాటు చేసారు.

తమిళనాడు డిప్యూటి స్పీకర్‌ను తొలగించే ప్రతిపాదనపై 9న చర్చ

మద్రాస్, మార్చి 6 (పి.టి.ఐ.)

ఇదివండ్ర. ఎం. కె నుండి ఎన్నికయిన అన్నా డి.ఎం.కె లో చేరిన డిప్యూటిస్పీకర్ పి. శ్రీనివాసన్‌ను ఆపదవినుండి తొలగించే ప్రతిపాదనను తమిళనాడు నిరాసనసభ ఈ నెల 9న చర్చకు తీసుకుంటుంది

తొలత ఈ అంశాన్ని ఈనెల 12న చర్చకు తీసుకొనడానికి స్పీకర్ నిర్ణయించారు కాని సభా నాయకుడు వి. ఆర్. నెడుంచెళియన్ చేసిన ప్రతిపాదనను అనుసరించి తొమ్మిదవ తేదీకి దీనిని మార్చారు. అధికారపక్షం శాసనసభ్యుడు ఎస్ కందప్పన్ డిప్యూటి స్పీకర్‌ను ఆయన పదవినుండి తొలగించాలనే తీర్మానాన్ని ప్రతిపాదించడానికి తొలత విధానసభ అనుమతి ఇచ్చినది.

డిప్యూటి స్పీకర్‌ను ఏకారణాన ఆపదవినుండి తొలగించాలో తీర్మానంలో పేర్కొనడం జరుగలేదని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు కె టి కె తంగమణి తెలిపిన అభ్యంతరాన్ని స్పీకర్ కె. గోపిందన్ అంగీకరించలేదు

రెండు లారీలు ఢీకొనగా లారీ క్లీనర్ దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 6

ఒకలారీ క్లీనర్ నిన్న విషాదకర పరిస్థితులలో మరణించాడు వనపర్తిగంజ్ వద్ద గూడులారీలు రోడ్డును దాటడానికి నాగర్‌కర్నూలుమండల క్లీనర్ ఒక లారీ వెనుక రోడ్డు పిదవిలబడి నిర్లక్ష్యంగా నుండగా రెండవ లారీ వచ్చి ఆ లారీని గుద్దినది ఆ ప్రమాదంలో గాయపడిన నాగర్‌కర్నూలుమండల క్లీనర్ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చగా అనంతరం దనిపోయాడు.

కేంద్ర మంత్రుల భూముల వివరాలు సభలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 6 (పి.టి.ఐ)

కేంద్ర మంత్రులలో కొద్దిమంది ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖల మంత్రి దినేష్ సింగ్ ఎక్కువ భూమి అనగా 481 ఎకరాలు ఉన్నదని నేడు రాజ్యసభలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రి ఎ పి షిండే తెలిపారు.

కేంద్ర మంత్రివర్గ సభ్యులలో ఎవరికి ఎంత భూమి కలదో వివరాలను తెలియజేసే ఒక పత్రాన్ని రాజ్యసభకు అందజేశారు.

ఆగస్టు 15న రామ్‌కు 65.7 ఎకరాలు, ఆ తరువాత ఆలి అహ్మద్‌కు 50 ఎకరాలు, స్వరణ్ సింగ్‌కు 28 ఎకరాలు కొత్తగా మూడు మంత్రులకు 20.5 ఎకరాలు, వై బి చవాన్‌కు 10 ఎకరాలు, ఇందిరాగాంధీకి 4.7 ఎకరాల భూమి ఉన్నది.

ఈ పత్రంలో పేర్కొన్న అనుసరించి టి. ఎ పాయ్ రాత్ బహదూర్ లోకా పాల్వాసి శాస్త్రి డి కె బారువా, హెచ్ ఆర్ గోఖలకు భూములు లేవు

సహాయ మంత్రులు షాబాలాల్ జాదేవుకు 48 ఎకరాల బీడు 45 ఎకరాల తోట. పీమ్ మెహతాకు 6 ఎకరాలు అన్నాసాహెబ్ పి. పాటీలకు పది ఎకరాలు, హెచ్ కిషోర్ సింగ్‌కు 20 ఎకరాలు ఆర్. కె. కాదిల్కర్‌కు పాలుగు ఎకరాల భూమి ఉన్నది. హెచ్ పి టి ఎల్ పాల్యాయ, నీతిరాజ్ సింగ్, మోహనదారియా, కె. ఆర్ గణేశ్ ఐ కె గుజ్రాల్, డాక్టర్ సరోజినీ మహిషి కి భూములు లేవు

ఉపమంత్రులలో డి సి. యాదవ్‌కు 14 ఎకరాలు, ఎ కె కిన్కు 9.5 ఎకరాలు. వీరి వద్ద లారూబాయి 8 ఎకరాలు, జానకి వల్లభ్ పట్నాయక్‌కు 5 ఎకరాలు, మిహ్మాపటి బురేపికి దాదాపు ఒక ఎకరం పాలగోలిందవర్మకు 6.4 ఎకరాలు. ఓర్మ్ బీరీ సిన్హాకుఒక ఎకరం లోపు భూమిన్నదని భూములులేని ఉపమంత్రులు ప్రకటించారు

లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శిగా రాజా నరసింహారావు

హైదరాబాద్, మార్చి 6

రాష్ట్ర లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శిగా శ్రీ రాజా నరసింహారావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు

శ్రీ యు తులసి, ఐ. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులు. ఎమ్ ఆర్ అప్పారావు, ఎ. అప్పన్నదొర యాదేంద్ర, బి కె శేఖ్. ఎస్. మహమ్మద్ హుస్సేన్, జి వి. చౌదరి ఉపాధ్యక్షులు, వి. యాదవరావుదొర (సహాయ కార్యదర్శి), కె పి. తాయాదు (కోశాధికారి).

నేపాల్ నుండివిమానాల్లో పాక్ శరణార్థులను తరలించే ఏర్పాట్లు

ఇస్లామాబాద్ మార్చి 6 (రాయిటర్)

నేపాల్‌లో చిక్కుపడిన ఐదు వేలమంది పాకిస్తాని కాందిశీకులను ప్రత్యేకంగా విమానాలలో ఈ రాజ్యంనుండి స్వదేశానికి తరలిస్తారు కాందిశీకుల స్వదేశాలకు నిర్బంధించే ఉభయాంతర్జాతీయ కమిషన్ పంపిన విన్నపం మేరకు ఈ విషయం తెలియజేసారు.

పాకిస్తాన్ ప్రభుత్వం విజ్ఞప్తిపై తమ సంస్థ (ఐక్యరాజ్యసమితి సంస్థ) ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నదని అయన చెప్పారు.

కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగులకు డి. ఎ. హెచ్చింపు

బెంగుళూరు మార్చి 6 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 1973 జనవరి ఒకటిన నేటి నుండి 7-10 రూపాయల మధ్య కరవుభత్యం హెచ్చిస్తున్నట్టు కర్ణాటక ఆర్థిక మంత్రి గోవిందే నేడు ప్రకటించారు.

60 రూపాయలలోపు వేతనం కలవారికి 7 రూపాయలు, 60-210 రూపాయలమధ్య వేతనంకలవారికి 8 రూపాయలు, 210-675 రూపాయల మధ్య వేతనం కలవారికి 10 రూపాయల వంతున కరువుభత్యం హెచ్చించారు.

నగరంలో నేడు

నిజామాబాద్ జిల్లాలోని జాలర్లు నేడు ఉయ్యాల సమీపాన నేతనాయం తం రేగుంటల నుండి శ్రీయుతులు జగదీశ్ మాదిరి సుబ్బారావు యాగానంద ప్రదర్శనలు జరుగుతాయి.

* * *

విరళ సమత సాహసాలాన్యాయ జరుగుతుంది రేపటికార్యాలు జయోత్సవాల ఉదయం 7-30 గంటల నుండి బాగేలింగ పల్లిలో వి. వి. హాస్టల్‌లో జరుగుతుంది.

పిత్తనాలక్రొప్పరేషన్‌పై ఆరోపణల దర్యాప్తు

న్యూఢిల్లి, మార్చి 6 (పి.టి.ఐ)

ఆలగడ పిత్తనాల కొనడంలోను దానిని బంగ్లాదేశ్‌కు రవాణా చేయడంలోను జాతీయ పిత్తనాల కార్పొరేషన్‌పై వచ్చిన కొన్ని ఆరోపణలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక అధికారిని నియమించినదని నేడు రాజ్యసభలో తెలియ చేశారు. ఈ దర్యాప్తు నివేదిక ఇవ్వడానికి ప్రభుత్వానికి అందవల్సి ఉన్నది.

వైద్య ఆరోగ్యశాఖకు శాసనసభ్యులతో సలహాసంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

వైద్య-ఆరోగ్య వివిధ శాఖలకు శాసన సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రామలు ఈ సంఘానికి అధ్యక్షులు-వైద్య-ఆరోగ్యశాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

ఈసంఘ సభ్యుల పదవీకాలం రెండు సంవత్సరాలు ప్రజారోగ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు జరపడం, ఆస్పత్రుల నిర్వహణను మెరుగుపరచడం, ముఖ్యంగా రోగుల ఆహారం మొదలైన ఏర్పాట్లను మెరుగుపరచడం, ఇలాంటి ఇతర వివరాలలో ఈ సంఘం ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

సంఘం సభ్యుల పేర్లివి: డాక్టర్ ఎమ్. ఆర్. దాస్, డాక్టర్ డి. రామధాన్, శ్రీమతి కె. మంగతాయారమ్మ, డాక్టర్ బి. కళావతి, డాక్టర్ పతిమాన్సింగ్, శ్రీ ఎమ్. నాగదాస్, శ్రీమతి వై. సావిత్రిదేవి, శ్రీ వి. కృష్ణమోహన్, శ్రీ టి. జయ్యర్‌దాస్, శ్రీ వై. సి. రంగారెడ్డి, శ్రీ మతి ఎస్. విజయలక్ష్మి, శ్రీమతి ఎస్ జీవరత్నం నాయుడు, శ్రీ టి. కొండప్ప నాయుడు, శ్రీమతి కె కనకలక్ష్మి, డాక్టర్ సి.కె లింగయ్య శ్రీ సంతోష్ దత్తవర్తి, డాక్టర్ చక్రధరరావు కుమారి ఎమ్. కమలమ్మ, శ్రీ సి. వి సుధాకరరావు, శ్రీ వెంకట నరసింహారావు శ్రీమతి డి. కృష్ణవేణి సంజీవయ్య శ్రీ డి. పోచుశేఖర్, శ్రీ సెపులబేగ్, శ్రీ సి దాస్, శ్రీ ఎస్. అమర్‌నాథ్ రెడ్డి, శ్రీ పి. వీరారెడ్డి, శ్రీ రాజారత్నరావు శ్రీ ఎమ్. మునిస్వామి, శ్రీ ఎ. నిరప్ప, శ్రీ ఎస్. వి. జగన్నాథం, శ్రీ టి పాండు నాయక్, ఇంచార్జ్ ఆరోగ్య - ప్రజారోగ్యశాఖ కార్యదర్శి.

ఎరువుల సరఫరాలో కొరత

న్యూఢిల్లి మార్చి 6 (పి.టి.ఐ)

తమిళనాడుకు, ఇతర రాష్ట్రాలకు కూడా ఎరువుల సరఫరాలో కొరత ఏర్పడినదని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు రాజ్యసభలో వెల్లడించారు

అవసరాలు ఎరువులకు కేటాయింపులకు తమిళనాడుసహా దాదాపు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కోరాయని అయన శ్రీ లక్ష్మీనరసిమ్మన్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రభుత్వం ఎరువులను విస్తృతమైన సూత్రాల ఆధారంగా వివిధ రాష్ట్రాలకు సమానంగా పంపిణీ చేస్తున్నదని అయన చెప్పారు

'రాజ్యసభ సభ్యత్వం రెండుసార్లకంటె ఎక్కువ ఇవ్వరాదు'

నిబంధన పాటించాలని శశిభూషణ్ సూచన

న్యూఢిల్లి మార్చి 6 (పి.టి.ఐ)

కాంగ్రెసేతర పక్షాలకు చెందిన సభ్యులు పార్టీ ఫిరాయించడం మానాలని, పార్టీలు చట్టపరమైన నిబంధనను పాటించాలని శ్రీ శశిభూషణ్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాదాపు ఇందిరేయియోళ్ళకు సూచించారు ఈ విషయంలో జరిపిన చర్చలో పాల్గొంటూ ఈ విధంగా అయన అభిప్రాయపడ్డారు

ఈ సందర్భంలో రాష్ట్ర స్థాయిలో పరిస్థితి అదేవిధంగా ఉన్నదని శ్రీయుతులు ఎన్. ఎం. కందల్లి (పి.టి.ఐ) మధులిమాయే (సోషలిస్టు) తెలిపారు

రైలింజనుతో ట్రక్కు ఢీకొని 9 మంది మృతి

రాంగిరి, మార్చి 6 (పి.టి.ఐ)

ఆక్కడ ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద ఇల్లందకుంటపూర్ గ్రామ సమీపంలో ఎల్వీ కాలేజ్ వద్ద రైలింజనుతో కార్మికులను తీసుకొని వెళుతున్న ఒక మోటారు లారీ ఢీకొనడం తో తొమ్మిది మంది కార్మికులు చనిపోయారు. 26 మంది గాయపడినారు

బీహార్ పరిశ్రమకు కార్మికులు గనులకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినది కాకుండా పూర్తిగా దగ్ధమైన గాయపడిన వారినందరిని రాంగిరి ఆస్పత్రిలోచేర్చారు

బ్రిటిష్ బొగ్గుగని కార్మికుల సమ్మె విజయావకాశాలు

లండన్ మార్చి 6 (రాయిటర్)

బ్రిటన్ బొగ్గుగని కార్మికులకు ప్రస్తుత వేతనాలకు రక్షణపొందే ఎక్కువ వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వ యాజమాన్యంలోనున్న బొగ్గుశాఖ అంగీకరించి తెలపడంతో బ్రిటిష్ పరిశ్రమలు దీర్ఘకాలం తీసిన సమ్మె పనిముట్టు కింద అవకాశాలేర్పడ్డాయి.

17న ముమ్మూరుకాపు యువకమండలి కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాదు మార్చి 6

రాష్ట్ర ముమ్మూరుకాపు యువకమండలి సర్వసభ్య సమావేశం ఈనెల 17న ఉదయం 10-30 గంటలకు కాచీగూడాలో ముమ్మూరుకాపు భవన్‌లో సమావేశమై మండల కార్యవర్గాన్ని ఎన్నిక చేసుకుంటారు.

ఈ ఎన్నికలలో పాలుపంచుకోదలచిన 18-40 మధ్య వయస్సుగల ముమ్మూరుకాపు సభ్యులందరూ ఈనెల 12లోగా నిర్ణీత రుసుం రశీదులతో మండలిలో సభ్యులుగా చేరవలసి ఉన్నది.

ఎన్నికల కార్యక్రమాన్ని గురించిన వివరాలు యువకమండలి కార్యాలయం నుండి పొందవచ్చు.

ఇండోర్‌లో 56 మంది డాక్టర్ల అరెస్టు

ఇండోర్, మార్చి 6 (పి. టి. ఐ.)

జూనియర్ డాక్టరు. వైద్య విద్యార్థులతో సహా పలువురు నేడు ఇక్కడ పోలీస్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోకి చొచ్చి బదలీ మేకాక ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయంలోకి చొచ్చి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారనే ఆరోపణపై 56 మందిని పోలీసులు అరెస్టు చేశారు

సమ్మె జరుపుతున్న డాక్టరు అంతకు ముందు ఒక సిటిబస్‌లోని ప్రయాణీకులను దింపించి ఆబస్సును ఇంచార్జంగా దా రి మళ్ళించి పబ్లిక్ సర్వీస్‌కమిషన్ కార్యాలయంవద్దకు తీసుకొని వచ్చారు.

నగర మేజిస్ట్రేటువద్దకు అరెస్టయిన వారిని పోలీసులు తీసుకొనిరాగా దౌర్జన్యం, దురాక్రమణ నేరాలపై వారిని కోర్టు నిర్బంధంలో ఉంచడానికి ఉత్తర్వులిచ్చారు.

అమెరికా, రష్యాలకు 120 వంతున అణుజలాంతర్గాములు

బాన్, మార్చి 6 (రాయిటర్)

సోవియట్ యూనియన్‌వద్ద ఇప్పుడు నూట ఇరవై అణు క్షిపణితో జలాంతర్గాములు ఉన్నాయనీ, అమెరికావద్ద గల "జలాంతర్గాముల సంఖ్యకు ఇవి సమానమనీ" నాటో "కూటమి సెక్రటరీ జనరల్ జోసెఫ్ లున్స్ నిన్న ఇక్కడ చెప్పారు.

సోవియట్ యూనియన్ అమెరికాకంటె పది సంవత్సరాలు ఆలస్యంగా జలాంతర్గాము నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికీ, ఇప్పుడు సమ ఉత్తగా తయారైనదని అయన వివరించారు

అమెరికాతో పనిచేసే ఈ జలాంతర్గాములు కాకుండా మామూలు ఇంధనంతో పనిచేసే 240 జలాంతర్గాములు కూడా రష్యనుకు ఉన్నవనీ వీటిలో కొన్నింటికి రాకెట్లు అమర్చి ఉన్నాయనీ అయన చెప్పారు.

సికాటు స్టేషన్ వద్ద కాల్పులపై దర్యాప్తునకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లి, మార్చి 6 (పి.టి.ఐ.)

రేలవారిల పార్టీప్రమేయం నిరసన తెలుపుతున్న జనసమూహంపై పోలీసులు మధ్య అంబాబాడకు 40మైళ్ళ దూరంలో గల సికాటు స్టేషన్ వద్ద జరిగిన సంఘర్షణ పై న్యాయ విచారణ జరిపించడానికి, లేక పార్లమెంటరీ కమిటీద్వారా దర్యాప్తు జరిపించడానికి రైల్వేమంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో నిరాకరించారు.

ఈ సంఘటనలో పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మృతిచెందారు

ఈ సంఘటనపై తక్షణ స్థాయిలో విచారణ జరిపించాలని శ్రీయుతులు ఎన్. ఎం. కందల్లి సి పి ఐ) మధులిమాయే (సోషలిస్టు) కోరారు

జనవాక్యం

లింగంపేట జనుపగనులు

ఉర్యా.

కొంతకాలం క్రితం ఎలూరికి ఇలూరా సుందర్యంలోని జనిజాత్యుల లింగంపేట పాంతంలో జనుపగనులు ప్రారంభ ఉన్నట్టు తలిసినది. గతంలో ఇక్కడ జనుము తయారుచేసే పరిశ్రమలు కొద్దిగా కోర పక్కన ఉన్నట్టు "పలు" తనిపించుకుంటాయి

లింగంపేట వద్దగల కొన్ని కొండలకు జనువిరాతి గనులని అంటారు

ఈ జనిజ [illegible] ఉపయోగించి దారుకి పరిశ్రమ పూర్తిగా [illegible] పడలకు ఉపాధి సౌకర్యాలు ఏర్పడుతాయి. పర్యాటకులకూడా అక్కడ చెందడానికి అవకాశం ఉంటుంది

టి బాలాగౌడ్

లింగంపేట

సూపరింటెండెంటు

హౌసు పర్చేసు డిపార్టుమెంటు, సర్జికల్ యూనిట్సు, హైదరాబాదు.

టెండరు నోటీసు

ఈ దిగువన సూచించిన వస్తువులకు 15-3-1974న తేదీ బ్రాయుతు 3.00 గంటలకు మరియు హైదరాబాద్ యాకుపురు పబ్లిక్ హౌసు పర్చేసు డిపార్టుమెంటు వారు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించి కోరుచున్నది.

క్రమ సంఖ్య	వస్తువులు	లాటు నెం.	ధరావతు మొత్తం	సెక్యూరిటీ డిపాజిట్
1.	బిస్కెట్సు రోటు బిస్కెట్	1.	500 00 రు.	1,000 00 రు.
2.	పత్రులు, కాగితాలు మరియు కార్డులు	2.	100 00 రు.	500 00 రు.
3.	కాయితపుగుడ్డ	3.	50 00 రు.	200 00 రు.
4.	మాంసము సమ్మతేరిది	4.	50 00 రు.	100 00 రు.
5.	ఎముకలు కలిపిన (మటుంటన్ కొటేషన్)	5.	50 00 రు.	200 00 రు.

తేదీ 15-3-1974 సాయంత్రము 2 00 గంటల వరకు పై చిరునామాలో ఉన్న కార్యాలయంలో స్వీకరించబడుతున్నది. మరియు అదేరోజు సాయంత్రము 3 గంటలకు టెండర్లు తెరవబడును. టెండర్లతో పాటు ధరావతు చెల్లించి ఎడ్రస్సు నుండి లిఖితపూర్వకమైన అనుమతి పొందిన బిడ్డర్లు మాత్రమే టెండరు తెరచు సమయమున హాజరు కావలెను. ఒకవేళ సెలవు దినమైనట్లయితే మరుసటి పనిదినమున టెండర్లు తెరవబడును. టెండర్లు సక్రమ పరచుటకు మరియు పొందుపరచిన ధరలను సవరించుటకు టెండర్లు వేసిన వారికి ఎటువంటి హక్కు లేదు. టెండర్లు పంపవలసిన చిరునామా పై పేర్కొనబడినది. టెండర్ ఫారములు పై చిరునామాలో ఆఫీసు పనివేళలలో కార్యాలయమునుండి పనిదినాలలో కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

సూపరింటెండెంటు

(DIPR & T-1412)

తేది 2-3-74

నెం. 5/861/ II /74 అకౌంట్స్

ప్రకటన

పోలు గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్లు

ప్రవేశ పరీక్ష

1973-74 అకడమిక్ సంవత్సరానికి డిగ్రీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్షలను నిర్వహించుటకు ఉస్మానియా యూనివర్సిటీ నిర్ణయించుకొన్నదని ఇందులకు దరఖాస్తు చేసిన వారందరికి తెలియజేయడమైనది.

ఎం. ఎ:- 1. తెలుగు
2. తమిళం
3. లెక్కలు
4. స్టాటిస్టిక్స్
5. పొలిటికల్ సైన్సు
6. ఎకనమిక్స్
7. హిస్టరీ
8. పొలిటికల్ సైన్సు
9. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
10. లా (సాయంత్రం)
11. లైబ్రరీ సైన్సు (బి ఎల్ ఎస్.సి.)

ఎం. కామ్ కోర్సు

గమనిక:- ఎం. బి. ఎ. (ఉదయం, సాయంత్రం) మరియు బ్యాంకింగ్ కోర్సులకు విడివిడిగా ప్రవేశ పరీక్ష విధానం ఎప్పటిలాగానే కొనసాగించబడును.

బి ఎ. బి ఎస్.సి/బి కామ్ డిగ్రీ పరీక్షలను లేదా సమానమైనవిగా గుర్తించబడిన పరీక్షను ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై కోర్సులలో ఎం. ఇన్.సి. పరీక్షకు హాజరగుటకు అర్హులు.

పై కోర్సులలో అడ్మిషన్కు యోగ్యతలు ఎం. ఇన్.సి. పరీక్షకు హాజరగుటకు కోరబడిన కనీస యోగ్యతలే.

పేపర్ల సంఖ్య, సిలబస్ వగైరా వివరాలను 1-4-1974 న తేదీ తదుపరి సంబంధించిన డిపార్టుమెంటు అధికారి నుండి పొందగలరు.

పై కోర్సులలో అడ్మిషను అనుమతించబడిన బాలికలు ఎం. ఇన్.సి. పరీక్షలో కొనబడిన మినిట్ వారాంతరంగా యోగ్యతా క్రమాన్ని బట్టి ఉండగలదు.

ప్రాసిజరు వివరాలు పత్రికాంతంలో ఇవ్వబడును.

రిజిస్ట్రారు

స్పెషల్ ఆఫీసరు కార్యాలయము

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(స్పెషల్ కార్యాలయము)

బాలకోటి పిపా, హైదరాబాదు-500024

అమ్మకపు ప్రకటన

1974-75 సంవత్సరానికి డిగువ పేర్కొన్న పీజు వసూలు చేయుటకు 15-3-74న తేదీ మధ్యాహ్నం 2-00 గంటలకు కార్పొరేషన్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు కార్యాలయంలో (స్పెషల్ ఆఫీసర్ ప్రధానంగా పీజులో అమ్మకమును నిర్వహించుట వగైరాలకు సంబంధించిన వివరాలను స్పెషల్ ఆఫీసరు, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు నుండి పనిదినాలలో కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

పీజులు

1. మార్కెట్ల నుండి వసూలు చేయు పీజులు
2. తోపుడు వర్తకులు
3. వీధి వర్తకులు
4. ఫుట్‌పాత్ వర్తకులు
5. పశువధ
6. ఎడ్లబండ్లు
7. వసతి
8. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
9. లారీయార్డు
10. లైబ్రరీ సెస్సు (బి ఎల్ ఎస్.సి.)

గమనిక:- ఎం. బి. ఎ. (ఉదయం, సాయంత్రం) మరియు బ్యాంకింగ్ కోర్సులకు మినహాయించి ప్రవేశ పరీక్ష విధానం ఎప్పటిలాగానే కొనసాగించబడును.

బి ఎ. బి ఎస్.సి/బి కామ్ డిగ్రీ పరీక్షలను లేదా సమానమైనవిగా గుర్తించబడిన పరీక్షను ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై కోర్సులలో ఎం. ఇన్.సి. పరీక్షకు హాజరగుటకు అర్హులు.

పై కోర్సులలో అడ్మిషన్కు యోగ్యతలు ఎం. ఇన్.సి. పరీక్షకు హాజరగుటకు కోరబడిన కనీస యోగ్యతలే.

పేపర్ల సంఖ్య, సిలబస్ వగైరా వివరాలను 1-4-1974 న తేదీ తదుపరి సంబంధించిన డిపార్టుమెంటు అధికారి నుండి పొందగలరు.

పై కోర్సులలో అడ్మిషను అనుమతించబడిన బాలికలు మరియు ఎం. ఇన్.సి. పరీక్షలో కొనబడిన మినిట్ వారాంతరంగా యోగ్యతా క్రమాన్ని బట్టి ఉండగలదు.

ప్రాసిజరు వివరాలు పత్రికాంతంలో ఇవ్వబడును.

రిజిస్ట్రారు

సుందర్‌నగర్ వద్ద 100 షాపులు ధ్వంసం

ముంబై (పి.టి.ఐ.)

మార్చి 6 (పి.టి.ఐ.)

తక్కువదు 200 కి.మీ. దూరంలో ఉన్న నుండి సుందర్‌నగర్ వద్దగల ఉండిరా మార్కెట్‌లోని సుమారు 100 మంది అనుమతి గల పాయింట్ అంబులేటరీ విక్రయదారులను తొలగించినట్లు అధికారులు సమాచారం అందినట్లు తెలిసింది. ఈ మార్కెట్‌లో 100 షాపులున్నాయి.

ఈ విషయంలో ఆత్మరక్షణ కొరకు సెక్రటేరియట్ పాలకులు చేపట్టారు. వీరు పర్మిట్ అంబులేటరీ పాలకులు కాలనీవారు ఒక ఆసక్తికరంగా 8 మంది పోలీసులపై దాడి చేసారు. అందులకు కాల్పుల ప్రయోగానికి అవకాశమిచ్చినట్లు పరిస్థితి సమాచారం వల్ల తెలుస్తుంది.

పాకిస్తాన్‌కు ఏజెంట్లను పంపుతున్నట్లు కాబూల్ పై ఆరోపణ

ఆఫ్గానిస్తాన్, మార్చి 6 (రాయిటర్)

పాకిస్తాన్‌లో విధ్వంసకర చర్యలు జరపడానికి అఫ్ఘనిస్తాన్ ఏజెంట్లను పంపుతున్నదని పాకిస్తాన్ విదేశీయ వ్యవహారాల మంత్రి అజీజ్ అహ్మద్ ఇటీవలి కాలంలో పరోక్షంగా ఆరోపణ జేసారు.

పంజాబ్‌లో పేలుళ్ళు జరుపుటకు, కరాచీ మార్కెట్లను ధ్వంసం జేయడానికి, సైనిక అధికారులను తప్పించడానికి మరో దేశం కూడా గెరిలాలను పంపుతున్నదని అందువల్ల పాకిస్తాన్‌కు సమీపాన ఒక్క రాష్ట్రం నుండే కాదని అయన అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ పేరు అయిన ఆరోపణకు నవ్వటి. అయిన సంస్థలో ఉన్నతి అధికారి మేజర్ జనరల్ హుసైన్

ఆహార కార్పొరేషన్ సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 6 (పి.టి.ఐ.)

వేతనాల స్కేళ్ళు సవరించాలని, ఉద్యోగ సిబ్బందులను మరుగుపరచాలని డిమాండ్ అనుసరించి శ్రీ ఉపేంద్ర కుమార్ నేతృత్వంలో కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది నేడు నెం 11వ తేదీన ఉత్తర రాష్ట్రాలలో పాల్గొనబడిన ఆందోళనకు సంబంధించి ఆహార కార్పొరేషన్ సిబ్బంది ఈ నెల 2వ తేదీనుండి మధ్యాహ్నం నిజామ్ సమయంలోను ఆందోళనలు తరువాత ప్రదర్శనలు జరుపుతున్నారు.

పాకిస్తాన్‌తో మైత్రికి ఫక్రూన్ సమస్యే అడ్డంకి

ఆఫ్ఘన్ మంత్రి నవీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

పాకిస్తాన్‌తో మైత్రికి ఫక్రూన్ సమస్యే అడ్డంకి అని ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ నవీన్ ప్రకటించారు.

ఆఫ్ఘనిస్తాన్ ఇటీవల ఫక్రూన్ సమస్యను లేవనెత్తి పాకిస్తాన్‌తో మైత్రి కుదిరిన తరువాత ఆఫ్ఘనిస్తాన్



చేతి పనిముట్లలో సంపూర్ణ విశిష్టత- ఇప్పుడు ఉచిత రీతిని ఇండియాలో లభిస్తున్నవి

ఇటీవల ఉత్పత్తి చేయబడి ఎగుమతి మార్కెట్లలో ప్రత్యేకంగా విక్రయింపబడే ఈ ఎవరెస్ట్ చేతి పనిముట్లు ఇప్పుడు ఇండియాలోని వినియోగదారులకు ఉచిత రీతిని లభించుచున్నవి. అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత, ముగింపు, నాణెరం మరియు మన్నికలో పేరెన్నికగనున్నవి.

ఇండియాలో తయారీ

హిందుస్థాన్ ఎవరెస్ట్ టూల్స్ లిమిటెడ్

పూర్వపు హిందుస్థాన్ లాండ్ టూల్స్ లిమిటెడ్

61, సుందర్‌నగర్, న్యూఢిల్లీ-110003.

దక్షిణ ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్.

జె. రామశేఖర్ అండ్ కో

100, గోడౌన్ స్ట్రీట్, మద్రాస్-600001

ఫోన్: 28474

కేబుల్: వనడియం, మద్రాస్.

నూనెల ధర పెరుగుదల పట్ల రాజ్యసభలో పదేపదే ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

గుజరాత్ నుండి వేరుశెనగ, వేరుశెనగ నూనె దిగుమతి మార్కెటింగ్ విధానం గురించి ఇటీవల ధరల పెరుగుదల కారణాలలో ఒకటి వ్యవసాయశాఖ మంత్రి వి. కృష్ణారావు అహ్మదీ నేడు రాజ్యసభలో చెప్పారు.

వేరుశెనగ బస్తా ధర ప్రస్తుతం క్వింటాలుకు రూ. 200 పెరగడం పట్ల పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వేరుశెనగ ధరలు ఎందుకు పెరిగాయో తెలియజేయాలని కోరారు.

గుజరాత్ నుండి సముద్ర రవాణా లాకౌండా (సీల్ చేయబడి) వస్తున్నందున వేరుశెనగ నూనె దిగుమతి పెరిగిందని, దీనివల్ల ధరలు పెరిగాయని శ్రీ అహ్మద్ వివరించారు.

రాయితీ వ్యాపారాన్ని నిషేధించడం వల్ల సరిగా ఎండిన పప్పు తిత్తులు లభించక అవి మరింత తిత్తులు నూనెలు తయారు అయి ఉండవచ్చని కూడా ఆయన చెప్పారు.

కనిపించుట లేదు



పేరు: బి. దర్శనాథ్, తండ్రి పేరు: బి. పోతయ్య, వయస్సు: 14 సంవత్సరాలు, 26.12.73న తేదీ నుండి కనిపించుటలేదు. తనకు ఎవరికి తెలిస్తే నగర బి. పోతయ్య, స్టీల్ సిటీ షాపు, మనోహర్ టాకీస్ దగ్గర సికింద్రాబాద్ చిరునామాకు తెలియజేసిన తగిన బహుమానం ఇవ్వబడును.

(ARTEX)

పూర్తి యౌవనం పొందండి

అత్యంతదారుణ విద్యుత్ పరికరంతో చికిత్స చేయబడును. నరాల బలహీనత, తక్కువ వెంట్రుకలు, పక్షవాతం, గాంధిన రాజా ఎం.ఎ. సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్జంటు కేసుల విషయంలో 12 గంటల సమయాన్ని బాలురు వేళలు ఉ. 9-00 నుండి రా. 7-30

రాజా డిస్పెన్సరీ

సికింద్రాబాద్ రోడ్ కాచిగూడ పక్కన టాకీస్ పక్క హైదరాబాద్-27 ఫోన్ 62619

(Khan & Sons)

ఎండిపోయిన చెరువుల కౌలు మాఫీకి ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 6

అనావృష్టి వల్ల ఎండిపోయిన చెరువులకు చేపలకు సంబంధించిన మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల వద్దనుండి వసూలు చేసిన కౌలు మొత్తాన్ని ఈ సంఘాలకు తిరిగి ఇవ్వాలన్న విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలిస్తానని ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. రోశయ్య హామీ ఇచ్చినట్లు గవర్నర్ సమక్షం అధ్యక్షుడు శ్రీ ఎ.ఎల్. నల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉట్నూరు, జైనూరులకు మంచినీటి సరఫరా పథకాల మంజూరు

ఆదిలాబాద్, మార్చి 6

ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు, జైనూరు గ్రామాలకు మంచినీటి సరఫరా పథకాలను మంజూరు చేసారు.

ఉట్నూరు మంచినీటి సరఫరా పథకానికి మూడులక్షల 11 వేల రూపాయలు, జైనూరు మంచినీటి సరఫరా పథకానికి రెండులక్షల రెండువేల రూపాయలు వ్యయమవుతాయని అంచనా వేశారు.

నాగా విద్రోహుల అణచివేతకు తీవ్ర స్థాయిలో చర్యలు

లోక్‌సభలో డిప్యూటీ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

నాగా విద్రోహులు దాడులకు ప్రతిదర్యలను తీవ్రతరం చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత నేడు లోక్‌సభలో చెప్పారు. ఇటీవల ముఖ్యంగా గత నెలలో నాగా విద్రోహులు దాడులు జరపడం ఎక్కువగా పెరిగిందని, దృష్టి పెట్టి అరికట్టడానికి పటిష్టమైన తీవ్రచర్యలు గైకొంటున్నదని ఆయన తెలిపారు.

అమెరికా పార్లమెంట్ సంఘం న్యాయవాదులకు సిరికా ఆహ్వానం

వాషింగ్టన్, మార్చి 6 (రాయిటర్)

వాటర్‌గేట్ వ్యవహారంలో ప్రెసిడెంట్ నిక్సన్ పాత్రగురించిన ఒక రహస్య జ్యూరీ నివేదికను ఎవరు స్వీకరించాలనే విషయమై నేడు ఇరువురు న్యాయవాదులకు హాజరు కావలసిందిగా జ్యూడిషరీ కమిటీ పార్లమెంట్ తరఫు న్యాయవాదులను ఆదేశించారు.

న్యాయమూర్తి సిరికా మొన్న రాత్రి టెలిఫోన్‌లో పార్లమెంట్ దిగువసభ న్యాయ వ్యవహారాల సంఘం ప్రత్యేక న్యాయవాది జాన్ డోరాను, సంఘం రిపబ్లికన్ న్యాయవాది ఆల్బర్ట్ జన్నారినూ (లాయర్లకు కావలసిందిగా పిలిచినట్లు సంఘం వర్గాల ద్వారా తెలిసింది.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ "వైట్ హౌస్" న్యాయవాదులను కూడా న్యాయమూర్తి పిలిచారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌ను అభిశంసించడం గురించి జ్యూరీ తన నివేదికలో కొన్ని అంశాలు పేర్కొన్నదనడానికి న్యాయమూర్తి ఇలా న్యాయవాదులను పిలవడం ఒక నిదర్శనమని భావిస్తున్నారు.

బొంబాయిలో డాక్టర్ యస్ సమ్మె విరమణ

బొంబాయి, మార్చి 6 (పి.టి.ఐ.)

బొంబాయిలోని పబ్లిక్ ఆసుపత్రులలోనూ మున్సిపల్ ఆసుపత్రులలోనూ పనిచేసే రెసిడెంట్ డాక్టరు సమ్మెను విరమించి నేడు డ్యూటీకు హాజరైనారు.

సమ్మె తేదీనుండి జూనియర్ డాక్టర్లు సంస్థలూ బొంబాయిలోని రెసిడెంట్ డాక్టరు 11 రోజులపాటు సమ్మె జరిపారు. ముఖ్యమంత్రి అరోగ్య మంత్రితో చర్చించగా చర్చల ఫలితం అనంతరం సమ్మె విరమించుకు రెసిడెంట్ డాక్టరు నిర్ణయించుకొన్నారు.

BEAUTIFULLY STURDY

bajaj accessories

neios-6216D

బస్సు ప్రమాదంలో యువకుని మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 6

ఏలేశ్వరం వద్ద రోడ్డు దాటుతున్న ఒక కార్మిక యువకుడు హైదరాబాదు నుండి వస్తున్న ఆర్.టి.సి. సూపర్ డీలక్స్‌బస్సు ఢీకొనగా తీవ్రగాయాలతో నేలపై పడ్డాడు. ఆసుపత్రికి తీసుకెళ్ళినారు కాని ఆ యువకుడు ఒక గంటలోనే చనిపోయాడు. యువకుని మరణం నుండి తప్పించుకున్న బస్సు డ్రైవర్ వేగంతో నడిపి బస్సు రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనగా అది తిరగబడి పడిపోయి బస్సు రోడ్డు కడ్డుగా పడి పోలీసులు వచ్చేవరకు ప్రయాణీకులకు ఎక్కడానికి వీలు లేదు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్: శ్రీ కె. అయ్యప్పదాస్ అండ్ కంపెనీ

6-3-1974

తెల్ల శనగలు	128-00	130-00
తప్పి	—	—
పప్పు	112-00	113-00
పనుపు	250-00	860-00
కందులు	170-00	175-00
ఎర్ర కందులు		
దిగుమతి	150-00	155-00
పెసలు	155-00	170-00
మినుములు	180-00	185-00
సెనగలు	222-00	225-00
ఉలవలు	90-00	100-00
బెల్లము	115-00	170-00
నల్లబెల్లం	104-00	105-00
తరిలు	100-00	105-00
మొక్కజొన్నలు	110-00	112-00
నిప్పు	880-00	450-00
చింతపండు	855-00	490-00
ఎర్రగడ్డ	180-00	265-00
కుళగడ్డ	40-00	60-00
మునుములు	183-00	184-00
నువ్వులు	880-00	450-00
ఆముదాలు	225-00	226-00
పెద్ద కందిపప్పు	235-00	240-00
చిన్న కందిపప్పు	225-00	230-00
చివట పప్పు	250-00	261-00
పెసర పప్పు	250-00	255-00
శనగ పప్పు	268-00	270-00
సిరిశనగ పప్పు	215-00	220-00
ధనియాలు	248-00	270-00
జీలకర్ర	200-00	250-00

'ఒకరో ఇద్దరో తప్పుచేస్తే కిరోసిన్ వ్యాపారులందరినీ నిందించడం న్యాయంకాదు'

టోకు వర్తకుల సంఘాధ్యక్షుని వ్యాఖ్య: బ్లాక్ మార్కెట్ ఆరోపణలను రుజువుచేయాలని సవాలు

(ఆంధ్రభూమి-పత్రినిధి)

హైదరాబాద్, మార్చి 6

కిరసనాయిల్ కోటాలో టోకు వర్తకుల స్వేచ్ఛా విక్రయాలకే ఇవ్వాలన్న పదార్థం కిరసనాయిల్ పంపిణీలో అక్రమాలకు దారితీస్తున్నాయన్న సివిల్ సప్లయీస్ డైరెక్టర్ ప్రకటనపై టోకు వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. పుల్లయ్య నాయుడు బ్యాట్రిని ఆరోపణలు అక్రమాలకు తలపెట్టిన వర్తకులపై పక్షపాతం ఎందుకు వర్తకులు మౌనంగా ఉండని ప్రశ్నించారు.

తప్పుచేసినవారిపై చట్టరీత్యా చర్యతీసుకోవడానికి అనకాశం ఉన్నప్పుడు ఎవరో ఒక రద్దరు తప్పుచేస్తే టోకు వర్తకులందరిని నిందించడం న్యాయంకాదని శ్రీ కె. పుల్లయ్య ఒక పత్రికా ప్రకటనలో అన్నారు.

తమ సంఘం సభ్యులలో ఏ ఒకరయినా బ్లాక్‌మార్కెట్ చేసినట్లు రుజువు చేయాలని సివిల్ సప్లయీస్ డైరెక్టర్‌ను అయన సవాల్ చేశారు. ఇలా రుజువుచేయలేని పక్షంలో స్వార్థపరులయిన చిల్లర వర్తకుల అక్రమ ఒత్తిడికి, అవినీతి పరులయిన అధికారుల అక్రమ ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయిందని భావించవలసి వస్తుందని అయన అన్నారు.

టోకు వర్తకులు కిరసనాయిలును శుభ్రంగా సరఫరా చేస్తున్నందువల్ల క్రమంగా చిల్లర వర్తకులు, అవినీతిపరులయిన అధికారులు ప్రభుత్వంపై అక్రమంగా ఒత్తిడి తెస్తారని ఒక ప్రకటనలో అన్నారు.

కోటాను తగ్గించినందుకు అయన నిరసన తెలియజేశారు.

కిరసనాయిల్ చిల్లర వర్తకులు ఇంటి నగరాలలో దాదాపు పన్నెండు వందలమంది ఉన్నారు. వీరిని అదుపులో పెట్టడంగాని, అక్రమాలు చేయకుండా వీరిని నిరోధించడంగాని ప్రభుత్వానికి చేతకాదు.

కిరసనాయిల్‌ను ఈ చిల్లర వర్తకుల ద్వారా ప్రభుత్వం సక్రమంగా సరఫరా చేయగలిగితే పట్టణాలు ఇబ్బంది కలుగని విధంగా కిరసనాయిల్ సరఫరాచేసే శక్తి ప్రభుత్వానికి ఉంటే స్వేచ్ఛా విక్రయానికై తమకు ఇచ్చిన పదార్థం కోటాను పదిలపరచడానికి టోకు వర్తకులు సిద్ధంగా ఉన్నారు.

"తమకు ఇచ్చిన కోటాను ఏ ప్రజా సంస్థలకు ఎంత ఇచ్చినదీ టోకు వర్తకులు దాఖలాలతో సహా సవివరంగా ప్రాసి పెట్టారు. ఇవ్వవచ్చినప్పుడు తగిన రికార్డులు తనిఖీ చేసి చూచుకోవచ్చు" అని శ్రీ పుల్లయ్య అన్నారు.

చిల్లర వర్తకుల బ్లాక్‌మార్కెట్ లోగడ విపరీతంగా పెరిగిపోగా సివిల్ సప్లయీస్ డైరెక్టర్ స్వయంగా టోకు వర్తక సంఘం పతినిధులను పిలిచి ఈ కోటాను ఇరువైలాలనికి పెంచిన విషయం శ్రీ పుల్లయ్య గుర్తు చేశారు.

అత్యవసర పరిస్థితి రద్దు సమస్యపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

పాకిస్థాన్‌తో యుద్ధం ఏర్పడినప్పుడు 1971 లో ప్రకటించిన అత్యవసర పరిస్థితి రద్దుచేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని హోం వ్యవహారాల ఉపమంత్రి వి.పి. మెహ్రోత్రా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

ఐదవ ప్రణాళికలో 17 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

తాత్కాలిక, వ్యవసాయం మొదలైన పనులలో నైపుణ్యం సంపాదించిన ఆరు లక్షల మంది కార్మికులతోసహా ఐదవ ప్రణాళికలో 17 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించగలవని అంగీకార వినియోగానికి సంబంధించిన పరిశోధనాసంస్థ పరిశీలనలో వెల్లడైనది.

ప్రణాళికాశాఖ సహాయ మంత్రి మోహన్‌ధారియా నేడు లోక్‌సభలో ఈ వివరాలు తెలిపారు.

రాష్ట్ర భద్రతా సంఘం సికింద్రాబాద్ శాఖ

సికింద్రాబాద్, మార్చి 6

రాష్ట్ర భద్రతా సంఘం సికింద్రాబాద్ శాఖ సభ్యులు ఇటీవల ఇక్కడ సమావేశమై సంఘ కార్య వర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ జి. అనంతపద్మనాభరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.వి. శాస్త్రాయణరావు, కార్యదర్శి శ్రీ వి.వి. కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ బి.వి. రామారావు, కోశాధికారి శ్రీ జి. సోమరాజు.

హుబ్లీ రైల్వే రక్షకదళ కార్యాలయంలో ఒకరి మృతి

హుబ్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

భార్యనను దోపిడీ చేసే ముఠాపై రైల్వే రక్షక దళంవారు నేటి ఉదయం ఇక్కడి కార్యాలయం ఆవరణలో ఒకరి అక్కడి కక్కడ మరణించారు. మరొకరు గాయపడ్డారు.

సారాయిఅమ్మకంపన్ను హెచ్చింపుపై విమర్శ

నల్లగొండ, మార్చి 6

దేశవాళీసారాయిఅమ్మకంపై ముఖ్యంగా కంటూరిగ్ లావాదేవీలపై పన్ను విధింపును గురించిన తేను పాకీరులో ఉండగా ప్రభుత్వం ఈ పనున్ను పెంచింపని ఇది అక్రమమేగాక కోర్టు ధిక్కారం కూడా కాగలదని నల్లగొండజిల్లా సారాయి కంటాక్టర్ల సంఘ అధ్యక్షులు శ్రీ పెరుకు ఉపాధ్యాయ ఒక ప్రకటనలో అన్నారు.

జెన్సన్ & నికల్సన్ వారి

బ్రోలాక్

భారత దేశపు ప్రప్రథమ

పాలీయూరెథేన్ ఎనామిల్

★ చాలా దృఢమైనది

★ చాలా తొందరగా ఆరెడిది

★ చాలా మన్నికైనది.

రాబియలేక్ ఎమల్షన్ సృష్టికర్తలిచ్చెడి ఒక సువర్ణోత్సవ కానుక.

OBM 2927C/TEL

మేము చీరలను అదుపులో పెంచాము! మనసు కు ఆహ్లాదం కలిగించే వార్త!

చెల్లారామ్స్‌లో వస్త్రాలు, దుస్తుల ధరలు పెంచబడలేదు. తగ్గించబడినవి. మీ నేత్రాలకు సంతృప్తిని కలిగించేటంత గొప్ప శ్రేణిలో గలవు!

క్రింది ధరలు వాస్తవాన్ని మీకు తెల్పుతాయి!

చీరెలు:

* న్యూ ఫ్రెంచ్ షిఫాన్ చీరెలు, సాదా మరియు ప్రింటెడ్ — రు. 30.00ల నుంచి
* నైలాన్ జార్జెట్, టెరిలీన్, కాశ్మీలాన్, బ్రోకేడ్, సాదా మరియు ప్రింటెడ్ — రు. 25.00ల నుంచి
* ప్రింటెడ్ 644 డయిడ్ నైలాన్ జార్జెట్ (50 చాయలకు పైగా) — రు. 55.00ల నుంచి
* ప్రింటెడ్ 644 ప్రింటెడ్ (50 డిజైనులు మరియు రీతులకుపైగా) — రు. 75.00ల నుంచి

సూటింగులు:

* అన్ని ప్రముఖ మిల్లుల టెరీన్ మరియు పాలిస్టర్, ప్యాంటుకు — రు. 35.00ల నుంచి

షర్టింగులు:

* అన్ని ప్రముఖ మిల్లుల టెరీన్ మరియు పాలిస్టర్, షర్టుకు — రు. 18.00ల నుంచి
ప్రాకులు. బాలికలకు—సాదా మరియు ప్రింటెడ్ — రు. 6.00ల నుంచి
షర్టులు: పురుషులకు టెరీన్ — రు. 30.00ల నుంచి

ఇంకా ఎన్నో ఇతర రకాలు. అన్నీ తక్కువ రేట్లు! ఇదే మా ప్రత్యేకత

ఒకటి పర్యాయం వచ్చేస్తే మీకే తెలుస్తుంది!

చెల్లారామ్స్

పూర్తిగా ఎయిర్‌కండిషన్డు చేయబడినది. ఆబిడ్ రోడ్, హైదరాబాద్

SISTA'S-ADM.No.472 TEL



మనమిద్దరమే ఈగదిలో నీమాచల్లని పవనములో!

మీరు నీమా ఫ్యాన్లలో ఏదో ఒక గాలిని, పొదుపును, కష్టరహితమైన సేవను పొందగలరు. ఆకర్షణీయమైన డిజైన్లలో, అందమైన రంగులలో మీ గృహమునకు సరిపోయే విధంగా దొరుకుతాయి. నీమా యొక్క వివిధ రూపాలు — టేబుల్, పెడెస్టల్, సీలింగ్, మరియు వాల్ ఫ్యాన్లు!

నీమా ఫ్యాన్లతో వేసవి వేడిని తరిమి వేయండి

నీమా ప్రైవేట్ లిమిటెడ్, బరోడా-5.

బల్గేరియన్ జానపద నృత్యబృందం కార్యక్రమాలు రవీంద్రభారతిలో

మార్చి 10వ తేదీ ఉదయం 10-00 గంటలకు

11వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు

అడ్మిషన్ టిక్కెట్లు: రు. 10/-, రు. 5/-, రు. 2/-

అడ్వాన్స్ బుకింగ్:

మార్చి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి 6.00గం. వరకు

స్టేట్ టూరిస్ట్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్

బషీర్‌బాగ్ హైదరాబాదులోను

మార్చి 9, 10, 11 తేదీలలో ఉదయం, 9-00 నుండి 8.00గంటలవరకు

రవీంద్రభారతిలో గలదు.

DIPRT

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలెట్స్ ఫుట్, మొటిమలా?

నేడే

నిక్సోడర్మ్ వాడండి.

2 సైజులలో దొరుకును

REV.1

నిజామాబాద్ ప్లీడర్ గుమాస్తాల సంఘం

నిజామాబాద్, మార్చి 6

నిజామాబాద్ ప్లీడర్ గుమాస్తాలసంఘం ఎన్నికలు 4వ తేదీన జరిగాయి. శ్రీ మహమ్మద్ యూసఫ్‌ఖాన్ అధ్యక్షుడుగా శ్రీ వి. గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శులుగా పన్నెండుగురు ఎన్నికైనారు.

మనవి

పాఠకులకు ఈ పత్రిక ఆదివారం ఉదయం ఆలస్యంగా అందినందుకు మేము చింతిస్తున్నాము. ఈ ఆలస్యానికి కారణం ఆదివారం ఉదయం ఆంధ్రభూమి ప్రెస్‌లో సంభవించిన విద్యుత్ అంతరాయం. ఈ అంతరాయం వల్ల ప్రెస్ యంత్రాలు పనిచేయలేదు. ఈ విషయమై పాఠకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal L.M.L.E. Editor: Gora Sastry